# ఆడపిల్లకు చదువంటేను..

పల్లవి : ఆడపిల్లకు చదువంటేను - అందరూ భయపడుతుంటారు
ఏమి  పాపం చేస్తిమి మేము చందమామ
మమ్మెందుకు చదివించలేదే చందమామ ..ఏమి..
..ఆడపిల్లకు..

చరణం: ఆడపిల్లను అంగట్లో - అమ్మేడు బొమ్మను చేసి
ఇష్టమొచ్చిన వారికిచ్చి - కష్టపెడుతున్నారా లేదా
చదువు మాకు రాకనే కదా చందమామ
ఈ సకల బాధలన్నీ కలిగే చందమామ ..చదువు..
..ఆడపిల్లకు..

చరణం: తాళి కట్టిన మొగుడి కన్నా - తక్కువుండాలంట చదువు
తాళి కట్టిన వాడు కూడా - తల్లికే జన్మించలేదా
ఆడ మగలను తేడాలెందుకే చందమామ
మాకు తేట పరచి తెలుపరాదే చందమామ ..చదువు..
..ఆడపిల్లకు..

చరణం: మంచి మంచి చట్టాలంట - మహిళలకై తెచ్చారంట
మాకు తెలియజేసేందుకు - దిక్కులేని పక్షులైతిమి
చదువు శాస్త్రం రాకపోతే చందమామ
ఈ సమాజాన బతకలేమే చందమామ ..చదువు..
..ఆడపిల్లకు..

చరణం: స్త్రీ జాతిని గౌరవించే - సంప్రదాయం మనదందురు
లోకమందున సగ భాగం - చదువు రాని చీకట్లోన
అణిగి మణిగి బతుకుతున్నాం చందమామ
మాకు అచ్చర జ్ఞానం చెప్పేదెవరే చందమామ ..చదువు..
..ఆడపిల్లకు..

( ఈ పాట సేకరించబడినది ) ..ఆడపిల్లకు..

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com